నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూన్ 6 2025

suryachitramagazine@gmail.com





# బాహుబలి బలగం

- బాలకృష్ణకు ప్రత్యేక అవార్డు
- విజయ దేవరకొండకు కాంతారావు అవార్డు
- అవార్డులను ప్రకటించిన మురళీమోహన్?

టాలీవుడ్? సినిమాలకు అవార్డుల ప్రకటనలు మొదలయ్యాయి. ఉమ్మడి రాష్ట్రం నుంచే అవార్డులు ఆగిపోగా.. అప్పటి నుంచి ఇప్పటిదాకా అవార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా గతేడాది సినిమాలకు అవార్డులు ఇప్పటికే ప్రకటించగా.. తాజాగా 2014 నుంచి 2023 వరకు గద్దర్ అవార్డులను సినీ నటుడు మురళీమోహన్ వెల్లడించారు.





# బాహుబలి.. బలగం

## 2014 నుంచి 2023 వరకు సినిమా గద్దర్? అవార్డులు



2014 సంవత్సరానికి గాను ఉత్తమ తొలి చిత్రంగా రన్ రాజా రాన్ ఎంపికైంది. బాలకృష్ణకు ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్? అవార్డు వరించింది. నటుడు విజయ దేవరకొండకు కాంతారావు అవార్డు దక్కింది. తెలంగాణ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజుతో కలిసి సీనియర్ నటుడు మురళీ మోహన్ ఈ అవార్డులను ప్రకటించారు. 2014 నుంచి 23 వరకు ఏడాదికి ఒకటి చొప్పున బెస్ట్ ఫిల్మ్‌కు పురస్కారాలు ప్రకటించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన మూవీస్ లిస్ట్‌లో తీసుకున్నారు. ప్రతి ఏటా 3 సినిమాలకు అవార్డులు ప్రకటించారు.

దాదాపు 14 ఏళ్ల తర్వాత ఈ గద్దర్ అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి సంబంధించి గద్దర్ అవార్డులను గురువారం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ ఛైర్ పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో అవార్డులు ప్రకటించారు. ఫస్ట్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా.. ప్రభాస్ 'కల్కి 2898 ఏడి', సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా 'పొట్టేల్', థర్డ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా'లక్కీ భాస్కర్' మూవీస్ ను అవార్డులు వరించాయి. తాజాగా 2014 జూన్ 2 నుంచి అంతే తెలంగాణ రాష్ట్రం 3వ పేజీలో...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 6 2025


**అప్పటి నుంచి ఇప్పటిదాకా అవార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా గతేడాది సినిమాలకు అవార్డులు ఇప్పటికే ప్రకటించగా.. తాజాగా 2014 నుంచి 2023 వరకు గద్దర్ అవార్డులను సినీ నటుడు మురళీమోహన్ వెల్లడించారు.**



2వపేజీ తరువాయి...

ఆవిర్భావ దినం నుంచి సెన్సార్ అయిన చిత్రాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నట్లు తీసుకున్నట్లు మురళీమోహన్ తెలిపారు.
ఉత్తమ చిత్రాలతో పాటు సినీ రంగానికి సేవలు అందించిన వారికి ఆరు ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు మురళీమోహన్ ప్రకటించారు.

## 2014

ఉత్తమ తొలి చిత్రం రన్ రాజా రన్
ఉత్తమ రెండో చిత్రం పాఠశాల
మూడో రెండో చిత్రం అల్లుడు శీను

### 2015

ఉత్తమ తొలి చిత్రం రుద్రమదేవి



ఉత్తమ రెండో చిత్రం కంచె
ఉత్తమ మూడో చిత్రం శ్రీమంతుడు

### 2016

ఉత్తమ తొలి చిత్రం శతమానం భవతి
ఉత్తమ రెండో చిత్రం పెళ్లిచూపులు
ఉత్తమ మూడో చిత్రం జనతా గ్యారేజ్

### 2017

ఉత్తమ తొలి చిత్రం బాహుబలి-2
ఉత్తమ రెండో చిత్రం ఫిదా
ఉత్తమ మూడో చిత్రం ఘాజీ

### 2018

ఉత్తమ తొలి చిత్రం మహానటి
ఉత్తమ రెండో చిత్రం రంగస్థలం
ఉత్తమ మూడో చిత్రం కేరాఫ్ కంచరపాలెం

### 2019

ఉత్తమ తొలి చిత్రం మహర్షి
ఉత్తమ రెండో చిత్రం జెర్సీ
ఉత్తమ మూడో చిత్రం మల్లేశం

### 2020

ఉత్తమ తొలి చిత్రం అల వైకుంఠపురంలో..
ఉత్తమ రెండో చిత్రం కలర్ ఫొటో
ఉత్తమ మూడో చిత్రం మిడిల్‌క్లాస్ మెలోడీస్

### 2021

ఉత్తమ తొలి చిత్రం ఆర్‌ఆర్‌ఆర్
ఉత్తమ రెండో చిత్రం అఖండ
ఉత్తమ మూడో చిత్రం ఉప్పెన

### 2022

ఉత్తమ తొలి చిత్రం సీతారామం
ఉత్తమ రెండో చిత్రం కార్తికేయ-2
ఉత్తమ మూడో చిత్రం మేజర్

### 2023

ఉత్తమ తొలి చిత్రం బలగం
ఉత్తమ రెండో చిత్రం హనుమాన్
ఉత్తమ మూడో చిత్రం భగవంత్ కేసరి

ప్రత్యేక అవార్డులు

బాలకృష్ణకు ఎన్టీఆర్ నేషనల్ ఫిలిం అవార్డు



నటుడు విజయ దేవరకొండకు కాంతారావు ఫిలిం అవార్డు
మణిరత్నంకు పైడి జయరాజ్ ఫిలిం అవార్డు
సుకుమార్‌కు బీఎన్‌రెడ్డి ఫిలిం అవార్డు
అట్లూరి పూర్ణచంద్రరావుకు నాగిరెడ్డి అండ్ చక్రపాణి ఫిలిం అవార్డు యండమూరి వీరేంద్ర నాథ్‌కు రఘుపతి వెంకయ్య ఫిలిం అవార్డు ప్రజాకవి కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డు.










నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 6 2025


# ఓటీటీలోకి 30కి పైగా మూవీస్.. అన్నీ ఇంట్రెస్టింగ్ జోనర్స్?లోనే..

ఓటీటీలోకి గతవారం (మే లాస్ట్ వీక్) 25కి పైగా కొత్త సినిమాలు వచ్చేశాయి. రానున్న ఈ వారం రోజుల్లో కూడా మరిన్ని కొత్త మూవీస్ దర్శనం ఇవ్వడానికి సిద్ధపడ్డాయి. థియేటర్?లో రిలీజ్ కానున్న మూవీస్ కంటే.. 3 రేట్ల ఎక్కువ కౌంట్?తో ఓటీటీలోకి సినిమాలు వస్తున్నాయి. ఇందులో అన్ని రకాల జోనర్స్?లో సినిమాలు ఉండనున్నాయి. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్, జీ5 వంటి తదితర ప్లాట్‌ఫామ్స్‌లలో.. ఈ మూవీస్ స్ట్రీమింగ్?కు రెడీ అయ్యాయి. మరి ఆ సినిమాలేంటో ఓ లుక్కేద్దాం.

ఈ వారం (జూన్ 2 నుంచి జూన్ 8) వరకు థియేటర్?లో ఇంట్రెస్టింగ్ మూవీస్ ఉన్నాయి. కమల్ హాసన్ నటించిన థగ్‌లైఫ్ జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్?లో రిలీజ్ కానుంది. సంగీత్ శోభన్ 'గ్యాంబ్లర్స్ జూన్ 6న విడుదల కాబోతోంది. నార్నె నితిన్ హీరోగా నటించిన 'శ్రీశ్రీశ్రీ రాజా వారు' జూన్ 6న వస్తుండగా.. గ్రామీణ నేపథ్యంలోతెరకెక్కిన ఫ్యామిలీ డ్రామా బద్మాషులు, సత్యం రాజేష్ లీడ్ రోల్‌లో రూపొందిన చిత్రం 'పాడేరు 12వ మైలు'మూవీస్ సైతం జూన్ 6న రానున్నాయి.

**చూడాల్సిన టాప్ 4 సినిమాలు**

ఓటీటీలో ఈ వారం ఎన్నో సినిమాలు డిజిటల్ స్ట్రీమింగ్ కానున్నాయి. వీటిలో కచ్చితంగా చూడాల్సిన టాప్ 4 ఓటీటీ సినిమాలు ఉన్నాయి. అలాగే జూన్ మొదటి వారం కాకుండా ఈ నెలలో మరో నాలుగు అదనంగా ఓటీటీ రిలీజ్ కానున్నాయి. అన్ని రకాల జోనర్లలో ఓటీటీ స్ట్రీమింగ్ అయ్యే ఆ సినిమాలు. ఈ వారం ఓటీటీ రిలీజ్: జూన్ నెల ప్రారంభమైంది. ఇలాంటి పరిస్థితుల్లో జూన్ మొదటి వారంలో ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లలో విడుదలయ్యే సినిమాలు, సిరీస్‌ల కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఈ వారం ఎన్నో సినిమాలు ఓటీటీ స్ట్రీమింగ్ కానుండగా వాటిలో టాప్ 4 సినిమాలు ఏంటో ఇక్కడ లుక్కేద్దాం. అలాగే, జూన్ నెలలో అదనంగా ఓటీటీ స్ట్రీమింగ్ అయ్యే నాలుగింటి గురించి తెలుసుకుందాం.

**స్టోలెన్ ఓటీటీ:**

అభిషేక్ బెనర్జీ అద్భుతమైన నటనకు పెట్టింది పేరు. మరో సారి తన యాక్టింగ్‌తో ప్రజల మనసులు గెలుచుకోవడానికి రెడీ అయ్యాడు. అభిషేక్ బెనర్జీ నటించిన థ్రిల్లర్ డ్రామా చిత్రం స్టోలెన్. జూన్ 4 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్టోలెన్ ఓటీటీ స్ట్రీమింగ్ కానుంది. డైరెక్ట్ ఓటీటీ రిలీజ్ కానున్న స్టోలెన్ మూవీ ఇద్దరు అన్నదమ్ముల కథ. అలాగే, ఓ చిన్నారి కిడ్నాప్ బ్యాక్‌డ్రాప్‌తో ఉంటుంది.

**జాట్ ఓటీటీ స్ట్రీమింగ్:**

టాలీవుడ్ దర్శకుడు గోపీచంద్ మలినేని బాలీవుడ్‌లో డెబ్యూ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన సినిమా జాట్. సన్నీ డియోల్ హీరోగా, రణదీప్ హుడా విలన్‌గా చేసిన ఈ రూరల్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ జాట్ బాక్సాఫీస్ వద్ద అలరించింది. ఇప్పుడు జూన్ 5న నెట్‌ఫ్లిక్స్‌లో జాట్ ఓటీటీ రిలీజ్ కానుంది.

**భూల్ చుక్ మాఫ్ ఓటీటీ:**

రాజ్ కుమార్ రావ్, వామిక్ గబ్బి జంటగా నటించిన టైమ్ లూప్ రొమాంటిక్ డ్రామా చిత్రం భూల్ చుక్ మాఫ్ మే 23న థియేటర్లలో విడుదలైంది. థియేటర్లలో విడుదలైన రెండు వారాల తర్వాత జూన్ 6 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో భూల్ చుక్ మాఫ్ ఓటీటీ స్ట్రీమింగ్ కానుంది.

**పట్ట్ ఓటీటీ రిలీజ్:**

మలయాళ చిత్రం 'పట్ట్' జూన్ 6 నుంచి ఓటీటీ స్ట్రీమింగ్ కానుంది.మనోరమ మ్యాక్స్‌లో పట్ట్ ఓటీటీ స్ట్రీమింగ్ కానుంది. ఇది థ్రిల్లర్ డ్రామా జోనర్‌లో తెరకెక్కింది.

**జియో హాట్‌స్టార్ ఓటీటీ:**

కేకే మీనన్, అక్షయ్ కుమార్ జూన్ నెలలో ఓటీటీలో సందడి చేయనున్నారు. కేకే మీనన్ నటించిన వెబ్ సిరీస్ స్పెషల్ ఆప్స్ సీజన్ 2 జూన్‌లోనే జియో హాట్ స్టార్‌లో ప్రసారం కానుంది. అలాగే, అక్షయ్ కుమార్, ఆర్ మాధవన్, అనన్య పాండే నటించిన కేసరి చాప్టర్ 2 జియో హాట్‌స్టార్‌లో జూన్ 13 నుంచి ఓటీటీ స్ట్రీమింగ్ కానుంది.

**ఓటీటీ షోస్:**

కపిల్ శర్మ కామెడీ షో ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో సీజన్ 3 జూన్ 21 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ఓటీటీ స్ట్రీమింగ్ కానుంది. అలాగే, బాలీవుడ్ దర్శకనిర్మాత కరణ్ జోహార్ హోస్ట్‌గా చేస్తున్న సరికొత్త షో ది ట్రేయిటర్స్ జూన్ 12న అమెజాన్ ప్రైమ్‌లో ఓటీటీ రిలీజ్ కానుంది.

**నెట్‌ఫ్లిక్స్:**

హిట్ 3 (తెలుగు క్రైమ్ ఇన్వెస్టిగేటివ్)- మే 29
మ్యాడ్ యూనికార్న్ (ఇంగ్లీష్ వెబ్ సిరీస్)- మే 29
డిపార్ట్‌మెంట్.క్యూ- (తెలుగు డబ్బింగ్ ఇంగ్లీష్ థ్రిల్లర్)- మే 29
రెట్రో (తెలుగు, తమిళ యాక్షన్ డ్రామా)- మే 30
ది హార్ట్ నోస్ (స్పానిష్ రొమాంటిక్ చిత్రం)- మే 30
ఏ విడోస్ గేమ్ (స్పానిష్ క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్)- మే 30
లాస్ట్ ఇన్ స్టార్‌లైట్ (కొరియన్ రొమాంటిక్ యానిమేషన్)- మే 30
ఓ మై ఘోస్ట్ క్లైంట్ (సౌత్ కొరియన్ ఫాంటసీ కామెడీ వెబ్ సిరీస్)-మే 30
క్రిమినల్ కోడ్' సీజన్ 2 (జూన్ 4)
'మెర్సీ ఫర్ నన్' (జూన్ 5)
'గిన్నీ & జార్జియా' సీజన్ 3 (జూన్ 5)
ది సర్వైవర్స్ (జూన్ 6)
జాట్ (జూన్ 5)

**జియో హాట్‌స్టార్:**

క్రిమినల్ జస్టిస్ సీజన్ 4 (తెలుగు డబ్బింగ్ హిందీ లీగల్ క్రైమ్ వెబ్ సిరీస్)- మే 29
తుదరుమ్ (తెలుగు డబ్బింగ్ మలయాళ క్రైమ్ థ్రిల్లర్)- మే 30
ఆండ్ జస్ట్ లైక్ దట్ (తెలుగు డబ్బింగ్ ఇంగ్లీష్ రొమాంటిక్ వెబ్ సిరీస్)- మే 30
టూరిస్ట్ ఫ్యామిలీ (తెలుగు డబ్బింగ్ తమిళ ఫ్యామిలీ డ్రామా)- జూన్ 2
దేవిక & డానీ (జూన్ 6)

**అమెజాన్ ప్రైమ్:**

మిస్ బచర్ (ఇంగ్లీష్ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రం)-మే 30
లాస్ట్ బ్రీత్ (తెలుగు డబ్బింగ్ ఇంగ్లీష్ సర్వైవల్ థ్రిల్లర్)- మే 30

**స్టోలెన్ (జూన్ 4)**

'భూల్ చుక్ మాఫ్' (జూన్ 6)

**ఆహా:** సర్కార్ 5 (జూన్ 6)

**ఆహా తమిళ్:**

నిళర్‌కుడై (తమిళ మిస్టరీ థ్రిల్లర్ ఫ్యామిలీ డ్రామా)- మే 30
వానిల్ థేడినేన్ (తమిళ రొమాంటిక్ వెబ్ సిరీస్)- మే 30

SUN NXT ఓటీటీ:

నిమిత్త మాత్ర (కన్నడ సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్)- మే 30
బిగ్ బెన్ (మలయాళ ఫ్యామిలీ థ్రిల్లర్ డ్రామా)- మే 30
లాల్ సలాం (జూన్ 6)

**జీ5 ఓటీటీ:**

అంధర్ మాయ (మరాఠీ హారర్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- మే 30
ఛల్ కపట్ ది డిసెప్షన్ (ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్)- జూన్ 6
ZEE సినీ అవార్డులు 2025- జూన్ 7

ఆపిల్ ప్లస్ టీవీ ఓటీటీ:

బోనో: స్టోరీస్ ఆఫ్ సరెండర్ (ఇంగ్లీష్ ఆటోబ్రయోగ్రఫీ)- మే 30
లులు ఈజ్ ఏ రైనోసిరోస్ (ఇంగ్లీష్ కార్టూన్)- మే 30
'స్టిక్' (జూన్ 4)

**చౌపల్ ఓటీటీ:** జిలా మహేంద్రగర్ (హిందీ క్రైమ్ డ్రామా)- మే 29

**సోనీ లివ్ ఓటీటీ:** కంఖజురా (హిందీ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- మే 30
చక్రవర్తి సామ్రాట్ పృథ్వీరాజ్ చౌహాన్ (జూన్ 4)

**సింప్లీ సౌత్ ఓటీటీ:**

జెర్రీ (మలయాళ కామెడీ డ్రామా)- మే 30

**మనోరమ మ్యాక్స్ ఓటీటీ:**

డ్యాన్స్ పార్టీ (మలయాళ రొమాంటిక్ కామెడీ డ్రామా )-మే 30

**హొయ్‌చోయ్ ఓటీటీ:**అథోయి (బెంగాలీ రొమాంటిక్ ట్రాజెడీ థ్రిల్లర్)- మే 30

**లయన్స్‌గేట్ ప్లే :** చౌర్య పాఠం- జూన్ 6
హై ఫోర్సెస్-జూన్ 6

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 6 2025


పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కిన 'హరిహర వీరమల్లు' విడుదల వాయిదా పడిందా? జూన్ 12న థియేటర్లలోకి రావడం లేదా? సుదీర్ఘంగా నాలుగేళ్ల పాటు నిర్మాణంలో ఉన్న సినిమా... ఇద్దరు దర్శకులు మారిన సినిమా... బోలెడంత ఖర్చు చేసిన సినిమా... పలుమార్లు వాయిదా పడి ఇంకేం సమస్యలు లేవని అంతా భావిస్తున్న తరుణంలో ఈ వాయిదా వార్తలు ఏమిటి? అసలు ఏమైంది? ఎందుకిలా జరుగుతోంది? అంటే... సెన్సార్ దగ్గర్నుంచి లీకులు...వాయిదా ప్రచారం వెనుక మతలబు! జూన్ 12న థియేటర్లలోకి సినిమా రాదని, వాయిదా పడిందని బలమైన ప్రచారం జరగడం వెనుక సెన్సార్ ముందుకు సినిమా వెళ్లకపోవడమే.

వాస్తవానికి జూన్ 3న సెన్సార్ జరగాలి. అయితే... జరగలేదు. ఎందుకు? అంటే... సినిమా ఇంకా పూర్తి కాలేదని గుసగుసలు వినిబడుతున్నాయి. సీజీ, వీఎఫ్ఎక్స్ ఎందుకు కాలేదు...సెన్సార్ ఆలస్యం వెనుక రీజన్ అదేనా? టెక్నికల్ రీజన్స్ వల్ల జూన్ 3న 'హరిహర వీరమల్లు' సెన్సార్ కాలేదని ఫిల్మ్ నగర్ వర్గాల ద్వారా తెలిసింది. సీజీ, వీఎఫ్ఎక్స్ వర్క్ పూర్తి కాలేదని, అందువల్ల సెన్సార్ కాలేదని సోషల్ మీడియాలో

# వీరమల్లు వాయిదా?

## సెన్సార్, వీఎఫ్ఎక్స్ నుంచి ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్

ప్రచారం జరుగుతోంది. అందులో వాస్తవం లేదు. సీజీ, వీఎఫ్ఎక్స్ పూర్తి కాలేదని సెన్సార్ అధికారులు సర్టిఫికెట్ ఇవ్వడం ఆపరు. సెన్సార్ చేయమని చెప్పరు. సెన్సార్ పూర్తి అయ్యాక విజువల్ ఎఫెక్ట్స్ షాట్స్ యాడ్ చేసుకోవచ్చు.

వాయిదా వెనుక ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్...రత్నం రేట్లకు డిస్ట్రిబ్యూటర్స్ వెనకడుగు!

వీరమల్లు వాయిదా వెనుక ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయనేది మరో ఖబర్. ఈ సినిమా నిర్మాణానికి నాలుగేళ్లు పట్టింది. ఆ విషయం అందరికీ తెలుసు. ఇన్నేళ్లు అంటే ప్రొడక్షన్ బడ్జెట్ పక్కన పెడితే వడ్డీలు ఎక్కువ అవుతాయి. ఫైనాన్షియర్లకు బాకీలు క్లియర్ చేస్తే తప్ప విడుదలకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వరు. ప్రీ రిలీజ్ బిజినెస్ క్లోజ్ అయితే వాళ్ళకు ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వడానికి ఎటువంటి ఇబ్బంది ఉండదు.

'హరిహర వీరమల్లు' ప్రీ రిలీజ్ బిజినెస్ ఇంకా పూర్తి కాలేదు. అందుకు రెండు రీజన్స్ ఉన్నాయి. ఒకటి... నిర్మాత చెప్పే రేట్లకు డిస్ట్రిబ్యూటర్లు కాస్త ముందు వెనుక ఆలోచిస్తున్నారు. రెండు... ఇటీవల విడుదలకు ముందు 'ఆ నలుగురు' కుట్ర చేశారని వచ్చిన వార్తలు, పవన్ ఆగ్రహం వ్యక్తం చేయడం! ట్రైలర్ రిలీజ్ అయితే బిజినెస్ క్లోజ్ అవుతుందని నిర్మాత ఏయం రత్నం నమ్మకంగా ఉన్నారు. సినిమా మీద బజ్ మరింత పెంచడంతో పాటు నిర్మాత అడిగిన రేట్లు వచ్చేలా ట్రైలర్ కృషి చేసినా... సో కాల్డ్ ఎగ్జిబిటర్స్ స్మూత్ రిలీజ్ కోసం థియేటర్లు ఇచ్చి డిస్ట్రిబ్యూటర్లకు ఎంత వరకు సహాయ సహకారాలు అందిస్తారనేది మరో ప్రశ్న.

**పవన్ కళ్యాణ్ ఉండగా నిర్మాతకు టెన్షనా?'**
**వీరమల్లు తర్వాత మరో సినిమాకు అభయం!**

ఏ.యం. రత్నం చేతిలో మరొక సినిమా లేదు కనుక 'హరిహర వీరమల్లు'కు ఆయన అడిగిన రేట్లు ఇవ్వడానికి డిస్ట్రిబ్యూటర్లు వెనకడుగు వేస్తున్నారని ఒక ప్రచారం సాగుతోంది. అయితే... మరో సినిమా చేస్తానని నిర్మాత ఏయం రత్నానికి పవన్ అభయం ఇచ్చారట. అందువల్ల, ఆ విషయంలో టెన్షన్ అవసరం లేదు. నిర్మాత ఆపదలో ఉంటే ఆదుకోవడానికి పవన్ ఎప్పుడూ ముందుంటారు.

**ఒకవేళ వాయిదా పడితే... నెక్స్ట్ రిలీజ్ డేట్? మళ్ళీ థియేటర్లలోకి వీరమల్లు వచ్చేది ఎప్పుడు?**

ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ వంటివి 'హరిహర వీరమల్లు' విడుదలకు అడ్డంకి కాదని యూనిట్ వర్గాల సన్నిహితుల నుంచి సమాచారం అందుతోంది. ఒకవేళ వాయిదా పడితే వీఎఫ్ఎక్స్ వర్క్ పూర్తి కాకపోవడం వల్ల అని అర్థం. వాయిదా పడితే... మళ్ళీ వీర మల్లు థియేటర్లలోకి వచ్చేది ఎప్పుడు? అంటే... జూలై 4న. జూలై 4న విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' ఆ రోజు విడుదలకు సిద్ధం అవుతోంది. పవన్ కోసం 'సితార' సూర్యదేవర నాగవంశీ విడుదల తేదీ త్యాగం చేయడానికి అసలు వెనుకాడరు. 'కింగ్‌డమ్' చిత్రీకరణ కొంత పెండింగ్ ఉందని, అందువల్ల డేట్ అడ్జస్ట్ చేయడం పెద్ద సమస్య కాదని అంటున్నారు.

**తిరుపతి ఈవెంట్ రోజు అన్నిటికీ క్లారిటీ...**

జూన్ 8న తిరుపతిలో 'హరిహర వీరమల్లు' ప్రీ రిలీజ్ ఫంక్షన్ నిర్వ హించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం 'ఓజీ' చిత్రీకరణ కోసం ముంబైలో ఉన్న పవన్, జూలై 7న హైదరాబాద్ వస్తారు. అక్కడి నుంచి మర్నాడు తిరుపతి వెళతారు. ఆ రోజు విడుదల వాయిదా గురించి పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. నిజంగా సినిమా వాయిదా పడితే ఫంక్షన్ జరగదు. వాయిదా పడితే నిర్మాతకు నిజంగా ఫైనాన్షియల్ లాస్ ఉం టుంది. మరో నెల వడ్డీ కట్టాల్సి వస్తుంది. అంతే కాకుండా... డిజి టల్ స్ట్రీమింగ్ రైట్స్ కొన్న అమెజాన్ ప్రైమ్ వీడియో అగ్రిమెంట్ ప్రకారం ముందుగా కోట్ చేసిన అమౌంట్ కంటే 20 శాతం తక్కువ ఇస్తుంది. విడుదల వాయిదా పడితే డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ రేటు తగ్గించేలా అగ్రిమెంట్ చేసుకున్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం జూన్ 6 2025





## బర్త్‌డే స్పెషల్

నందమూరి బాలకృష్ణ జూన్ 10న పుట్టినరోజు సందర్భంగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం అఖండ2 డిసెంబర్ 4 లేదా 5 తేదీల్లో విడుదల కానుంది. NBK పుట్టినరోజు సందర్భంగా జూన్ 10న టీజర్‌తో పాటు విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తారు. 'అఖండ' మూవీకి ముందు నందమూరి బాలకృష్ణ స్టోరీ సెలక్షన్, మేకప్, యాక్షన్ సీన్స్, ఫైట్స్... సోషల్ మీడియాలో తీవ్రమైన ట్రోలింగ్ మెటీరియల్ అయ్యేవి... వరుస ఫెయిల్యూర్స్‌తో నెగిటివిటీ ఎదుర్కొన్న బాలయ్య బాబు, ఇప్పుడు వరుస హిట్లతో సీనియర్ హీరోల్లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ హీరోగా ఉన్నాడు. 'అఖండ' తర్వాత 'వీరసింహా రెడ్డి', 'భగవంత్ కేసరి', 'డాకు మహారాజ్' వంటి సినిమాలతో వరుస హిట్లతో ఉన్నాడు బాలయ్య... సీనియర్లు చిరంజీవి, వెంకటేశ్, నాగార్జున ఫెయిల్ అవుతుంటే బాలకృష్ణ మాత్రం వరుసగా రేంజ్ పెంచుకుంటూ పోతున్నాడు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 6 2025



# రెడ్ డ్రెస్‌లో హనీ అందాలు.. రచ్చ లేసిన మెహ్రీన్ పిర్జాదా..

టాలీవుడ్ హనీ బేబీ మెహ్రీన్ పిర్జాదా మెరిసిపోయింది. రెడ్ డ్రెస్ లో అందాలతో అదరగొట్టింది. హాట్ ఫోజులతో ఫ్యాన్స్ ను ఫిదా చేస్తోంది. మెహ్రీన్ పిర్జాదా హాట్ అందాలతో కైపెక్కిస్తోంది. రెడ్ డ్రెస్ లో ఫ్యాన్స్ మతి పోయేలా ఫోజులో పోస్టు చేసింది. ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. క్యూట్ ఫొజులతో మెస్మరైజ్ చేస్తోంది మెహ్రీన్ పిర్జాదా. వెకేషన్ ఫొటోలను ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఆస్ట్రియాలో ఎంజాయ్ చేస్తోంది ఈ భామ. క్యూట్ స్మైల్ తో అట్రాక్ట్ చేస్తోంది మెహ్రీన్. స్లీవ్ లెస్ టాప్, పైన జాకెట్ తో ఆమె హాట్ ఫొటోలకు కుర్రాళ్లకు మతి పోతోంది. హాట్, ఫైర్, లవ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. 2016లో కృష్ణ గాడి వీర ప్రేమ గాథతో మెహ్రీన్ తెరంగేట్రం చేసింది. ఈ మూవీలో మహాలక్ష్మిగా అలరించింది. ఆ తర్వాత తెలుగుతో పాటు హిందీ, తమిళ్, పంజాబీ మూవీస్ చేసింది ఈ పంజాబీ ముద్దుగుమ్మ. ఎఫ్2, ఎఫ్3 సినిమాల్లో హనీగా ఫ్యాన్స్‌ను మెప్పించిన మెహ్రీన్ కు ఇప్పుడు పెద్దగా అవకాశాలు రావడం లేదు. చివరగా 2023లో వచ్చిన స్పార్క్ లైఫ్ లో కనిపించింది.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





ప్రగ్యా జైస్వాల్ రోజు రోజుకూ బోల్డ్‌నెస్ డోసు పెంచేస్తోంది. తాజాగా వైట్ మోనోకినీలో ఆమె ఇచ్చిన హాట్ పోజులు అదుర్స్ అనిపించేలా ఉన్నాయి. సాఫ్ట్ గర్ల్ సమ్మర్ అనే క్యాప్షన్ తో తన ఇన్‌స్టా అకౌంట్లో ఆమె ఈ ఫొటోలను షేర్ చేసింది. ఈ ఫొటోలు చూడగానే ప్రగ్యా ఏంటి మరీ ఇలా రెచ్చిపోయిందన్న డౌట్ రావడం కామనే. మన తెలుగు సినిమాల్లో మరీ అంత బోల్డ్ పాత్రలు చేయని ఆమె.. సోషల్ మీడియాలో మాత్రం ఇలాంటి ఫొటోలతో రచ్చ చేస్తోంది. ప్రగ్యా తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో షేర్ చేసిన ఈ ఫొటోలు వెంటనే వైరల్ అయ్యాయి. సాఫ్ట్ గర్ల్ సమ్మర్ అనే క్యాప్షన్‌తో ఈ ఫొటోలు షేర్ వేడి పుట్టించింది. చాలా హాట్‌గా ఉన్నావంటూ ఫ్యాన్స్ ఫైర్, రెడ్ హార్ట్ ఎమోజీలను కామెంట్లలో పోస్ట్ చేస్తున్నారు. ప్రగ్యా చివరిసారి తెలుగులో డాకు మహారాజ్ మూవీలో నటించగా.. ప్రస్తుతం బాలకృష్ణతోనే అఖండ 2లోనూ నటిస్తోంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





వి.వి. వినాయక్ డైరెక్షన్‌లో ఛత్రపతిలో బాలీవుడ్ హీరోయిన్ నుస్రత్ బరూచా ఫీ మేల్ లీడ్ రోల్‌కు నటించింది. డ్రీమ్ గర్ల్, ఛోరీ సినిమాలతో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది ఈ భామ. చాక్లెట్ కలర్ డ్రస్‌లో కుర్రకారుకు హీటు పుట్టించే స్టిల్స్‌తో సోషల్ మీడియా అంతా తన తడిసిన అందాలతో వేడెక్కించేస్తుంది. అందం, అభినయం అన్నీ కలగలిసిన ఈ భామ మరిన్ని ప్రాజక్ట్స్‌లో రావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం

# చిత్ర



సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా రాణించడం అంత ఈజీ కాదు. అవకాశాలు రావడం ఒక ఎత్తు.. వచ్చిన అవకాశాలను నిలబెట్టుకోవడం మరో ఎత్తు. చాలా మంది హీరోయిన్స్ ఓవర్ నైట్‌లో స్టార్స్‌గా మారిపోతున్నారు. కొంతమంది మాత్రం వెనకబడుతున్నారు. వరుసగా సినిమాలు చేసిన సాలిడ్ హిట్ మాత్రం అందుకోలేకపోతున్నారు. వరుసగా సినిమా అవకాశాలు వచ్చినా కూడా.. హిట్స్ లేక సతమతం అవుతున్నారు. ఇండస్ట్రీలో ఎంతో మంది హీరోయిన్స్ గ్లామర్ రోల్స్‌తో పాపులర్ అయ్యారు వారిలో హెబ్బా పటేల్ ఒకరు. అలా ఎలా అనే సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అయ్యింది ఈ చిన్నది. ఆ తర్వాత కుమారి 21 ఎఫ్ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ఈ చిన్నదాని పేరు మారుమ్రోగింది. వరుసగా అవకాశాలు అందుకుంది. కానీ సక్సెస్‌లు మాత్రం అందుకోలేకపోయింది. ఈ అమ్మడు నటించిన నాన్న, నేను, నా బాయ్ ఫ్రెండ్స్ అనే సినిమాతో మరో హిట్ అందుకుంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 6 2025


‘డాక్టర్ కావాలనుకున్నాను కానీ యాక్టర్ అయ్యాను’ అని నటీనటులు చెబుతుండటం వింటూనే ఉంటాం. కానీ ఈ నటి మాత్రం డాక్టర్ చదివి నటిగా మారారు. మీనాక్షి చౌదరి ఫుల్ స్వింగ్ లో ఉంది. వరుస సినిమాలు చేస్తూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ రేంజ్‌కు ఎదిగిపోయింది. లక్కీ భాస్కర్ పెద్ద హిట్ అయిన తర్వాత వచ్చిన రెండు సినిమాలు ఫ్లాప్ అయినా.. అమ్మడికి మాత్రం క్రేజ్ తగ్గట్లేదు. వరుసగా పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. ఈ ఏడాది ఆమె నుంచి నాలుగు సినిమాలు రాబోతున్నాయి. తెలుగులో టైర్-2 సినిమాలకు మీనాక్షినే ఫస్ట్ ఆప్షన్ అయిపోయింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మంచి హిట్ కొట్టింది. పాన్ ఇండియా సినిమాల్లో బాలీవుడ్ హీరోయిన్లు ఛాన్సులు కొట్టేయడంతో.. లోకల్ సినిమాల్లో మీనాక్షి టాప్‌లో ఉంటోంది. వరుసగా సినిమాలు చేస్తూ ఇక్కడ ఫ్యాన్ బేస్ పెంచుకుంటోంది.



నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం



వామికా గబ్బి 1993 సెప్టెంబరు 29న చండీగఢ్‌లోని పంజాబీ కుటుంబంలో జన్మించింది. ఆమె తండ్రి గోవర్ధన్ గబ్బి హిందీ, పంజాబీ భాషలలో కవి, రచయిత. అతని కలం పేరు గబ్బి. ఆమె తల్లి రాజ్‌కుమారి టీచర్. ఈ చిన్నది బాలీవుడ్‌లో వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాలో నటించింది. ప్రస్తుతం తెలుగులో అవకాశాలు అందుకుంటుంది. వామికా గబ్బి ఈ చిన్నదాని పేరు ఇప్పుడు ఇండస్ట్రీలో తెగ వినిపిస్తుంది. ఈ చిన్నది తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే.. సుధీర్‌బాబు హీరోగా నటించిన భలే మంచి రోజు సినిమాలో నటించింది.  కానీ ఈ సినిమా అంతగా హిట్ కాకపోవడంతో ఈ బ్యూటీకి సరైన క్రేజ్ రాలేదు. ఆ తర్వాత హిందీలోనే వరుస ఆఫర్స్ అందుకుంది. భలే మంచి రోజు సినిమాలో బొద్దుగా కనిపించిన ఈ అమ్మడు ఇప్పుడు షాకింగ్ లుక్‌లోకి మారిపోయింది.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూన్ 6 2025


ఆకాంక్ష సింగ్.. ఈ పేరు వింటే చాలా మంది గుర్తు పట్టకపోవచ్చు కానీ.. అక్కినేని సుమంత్ హీరోగా నటించిన ఫీల్ గుడ్ మూవీ మళ్లీ రావా హీరోయిన్ అంటే ఇట్టే ఓ అందమైన రూపం కళ్ల ముందు మెదులుతుంది. 2017లో బద్రీనాథ్ కి దుల్హానియా అనే హిందీ సినిమాతో తెరంగేట్రం చేసింది ముద్దుగుమ్మ. తెలుగులో మళ్లీ రావా సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అలాగే న్యాచురల్ స్టార్ నాని, నాగార్జున కలిసి నటించిన దేవదాస్ సినిమాతోనూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువైంది. పలు హిందీ, కన్నడ సినిమాల్లోనూ నటించిన ఈ సొగసరి చాలా రోజుల తర్వాత మళ్లీ తెలుగు ఆడియెన్స్ ను పలకరించింది. ఆకాంక్ష సింగ్ హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం షష్టి పూర్తి. 'లేడీస్ టైలర్' సినిమాలో హీరో, హీరోయిన్లుగా నటించిన రాజేంద్రప్రసాద్, అర్చన తిరిగి 37 సంవత్సరాల తరువాత మళ్లీ ఈ సినిమాలో జంటగా నటించారు. మే30 న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకుంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 6 2025



అనుపమ పరమేశ్వరన్ ఒక భారతీయ నటి. ఈమె తెలుగు, మలయాళ, తమిళ సినిమాలలో నటించింది. అనుపమ పరమేశ్వరన్ కేరళ రాష్ట్రంలోని త్రిస్సూర్ జిల్లాకు చెందిన ఇరింజలకుడలో **1996** ఫిబ్రవరి **18**న పరమేశ్వరన్, సునీత దంపతులకు జన్మించింది. సినిమాలలో నటన కొరకు చదువును వాయిదా వేసుకుంది. ఈమె నటించిన తొలి మలయాళ చిత్రం ప్రేమమ్‌లోని మేరీ జార్జ్, తెలుగు సినిమా శతమానం భవతిలో నిత్య పాత్రలు ఈమెకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. లాస్ట్ ఇయర్ టిల్లు స్క్వేర్‌తో దుమ్మురేపేశారు అనుపమ పరమేశ్వరన్. ఇప్పటిదాకా మనం చూసిన హీరోయిన్ ఈమేనా? లేకుంటే.. ఈమె అనుపమ **2.0**నా? అని అందరూ ఆశ్చర్యపోయేలా పెర్ఫార్మెన్స్‌తో దుమ్మురేపేశారు. ఇప్పుడు అదే జోరును డ్రాగన్‌తో కంటిన్యూ చేశారు. తమిళ సినిమా డ్రాగన్ మన దగ్గర కూడా కలెక్షన్లు కొల్లగొట్టేసింది. అనుపమ కేరక్టర్‌కి మరోసారి ఫిదా అయ్యారు ఫ్యాన్స్.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 6 2025


చాలా కాలం తర్వాత అడియన్స్ ముందుకు రానుంది హీరోయిన్ నిధి అగర్వాల్. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ఆశలన్నీ ఆ సినిమా పైనే ఉన్నాయి. తాజాగా సోషల్ మీడియాలో ఈ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. తెలుగు సినీప్రియులకు నిధి అగర్వాల్ ప్రత్యేకంగా పరిచయం అవసరంలేదు. టాలీవుడ్ ఇండస్ట్రీలో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నిధి అగర్వాల్.. ప్రస్తుతం సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తుంది. ఇప్పటివరకు ఈ అమ్మడు నటించిన చిత్రాలన్నీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయిన సంగతి తెలిసిందే. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో అంతగా ఆఫర్స్ రాలేదు. కానీ తమిళంలో మాత్రం వరుస అవకాశాలు అందుకుంది. ఇప్పుడు తెలుగులో ఈ అమ్మడు నటిస్తోన్న లేటెస్ట్ మూవీ హరి హర వీరమల్లు. త్వరలోనే ఈ మూవీ అడియన్స్ ముందుకు రానుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాపైనే నిధి ఆశలు పెట్టుకుంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



మృణాల్ ఠాకూర్ పరిచయం అవసరం లేని పేరు. నటిగా బాలీవుడ్ ఇండస్ట్రీలో ఎంతో మంచి సక్సెస్ అందుకున్న ఈమె అనంతరం తెలుగు సినిమా అవకాశాలను కూడా అందుకున్నారు. మరాఠీ బుల్లితెరపై పలు సీరియల్స్ చేస్తూ మంచి సక్సెస్ అందుకున్న ఈమెకు బాలీవుడ్ వెండితెరపై సినిమాలలో నటించే అవకాశం కూడా లభించింది. ఇలా పలు బాలీవుడ్ సినిమాలలో నటిస్తూ ప్రేక్షకులను సందడి చేసిన మృణాల్ ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళ, మలయాళ సినిమాలలో కూడా అవకాశాలను అందుకుంటూ కెరియర్ పట్ల బిజీగా ఉన్నారు. ఇక తెలుగులో ఈమె సీతారామం సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ సినిమాని తన ఖాతాలో వేసుకున్నారు.

## బ్రాండెడ్ మోజులో పడొద్దు..

ఇలా మొదటి సినిమాతోనే ఎంతోమంది తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న మృణాల్ అనంతరం ఫ్యామిలీ స్టార్ సినిమా ద్వారా మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి సక్సెస్ అందుకున్నారు. ప్రస్తుత కెరియర్ పరంగా ఎంతో బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఒక జీవిత సత్యాన్ని తెలియజేస్తూ అందరి దృష్టిని ఆకర్షించారు. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో కొనసాగే సెలబ్రిటీల నుంచి మొదలుకొని సాధారణ వ్యక్తులు కూడా ఖరీదైన బ్రాండెడ్ వస్తువులను ఉపయోగించడానికి ఇష్టపడుతూ ఉంటారు. అందుకు అనుగుణంగానే లక్షల్లో డబ్బులు ఖర్చు చేస్తూ ఖరీదైన బట్టలు, చెప్పులు వేసుకుని తిరుగుతూ ఉంటారు. ఇక తాను ఏదైనా ఈవెంట్ కోసం వెళ్లేటప్పుడు వేసుకునే దుస్తులన్నీ ఫ్యాషన్ డిజైనర్లు ఇచ్చేవేనని తెలిపారు. నిజానికి నాకు దుస్తుల కోసం ఎక్కువ డబ్బులు ఖర్చు చేయడం ఇష్టం ఉండదు. లక్షల రూపాయలు పెట్టి బట్టలు కొనుక్కొని వాటిని బీరువాలో దాచడం వల్ల ఎలాంటి ఉపయోగం రాదని, బ్రాండెడ్ దుస్తుల మోజులో పడి డబ్బులను వృధా చేయకండని తెలిపారు. అలా చేయటం నాకు అసలు నచ్చదు. చిరిగిన బట్టలు, చిరిగిన బూట్లు వేసుకున్న పర్లేదు కానీ ఎవరు బ్రాండెడ్ మోజులో పడొద్దు, అక్కడ పెట్టే డబ్బులు భూమిపైన, ఇంటిపైన పెట్టుబడిగా పెడితే భవిష్యత్తుకు భరోసా ఉంటుంది అంటూ మృణాల్ ఠాకూర్ ఈ సందర్భంగా చెప్పిన ఈ వ్యాఖ్యలపై ఎంతోమంది అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



ఈ సంవత్సరం భారత సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో "థగ్ లైఫ్" ఒకటి. లోకనాయకుడు కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో ఈ హై-ఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5 థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ అయింది. 'నాయకుడు' సినిమా తర్వాత దాదాపు 38 ఏళ్లకు ఈ క్రేజీ కాంబో రిపీట్ అవుతుండడంతో థగ్ లైఫ్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఇండియన్ సినిమాలో బిగ్ పవర్ హౌసెస్ కమల్ హాసన్, మణిరత్నం 38 ఏళ్ల తరువాత ఈ సినిమాతో మళ్లీ కలిసి రావడం విశేషం. వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' ఇండియన్ సినిమా చరిత్రలో ఓ లెజెండరీ మూవీగా నిలిచిపోయింది. అదే స్థాయిలో 'థగ్ లైఫ్'పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో పాటలు చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. ప్రమోషన్స్ కూడా మేకర్స్ గట్టిగానే చేశారు. ఈ సినిమాలోని శింబు, అశోక్ సెల్వన్, త్రిష కృష్ణన్, అభిరామి లాంటి స్టార్ తారాగణం కీలక పాత్రలు పోషించడం మరింత ఆసక్తిని పెంచుతోంది. తమిళ్‌తో పాటు తెలుగులోను ఈ సినిమాకు సాలిడ్ బజ్ ఉంది. హీరో నితిన్ ఫాదర్ ఎన్. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు 'థగ్ లైఫ్'ని గ్రాండ్‌గా విడుదల చేస్తోంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 6 2025


అపోలో ప్రొడక్షన్స్ పతాకంపై రావూరి వెంకట స్వామి నిర్మాతగా బాహుబలి కట్టప్ప సత్యరాజ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం “కట్టప్ప జడ్జిమెంట్”. తీర్పుగల్ విర్కపడుమ్ తమిళ చిత్రాన్ని తెలుగులో కట్టప్ప జడ్జిమెంట్ పేరుతో తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు నిర్మాత వెంకట స్వామి. బాహుబలి కట్టప్ప అంటే తెలుగులో తెలియని ప్రేక్షకులు వుండరు. అంతలావిడతెగని అనుబంధం ఉంది తెలుగులో సత్యరాజ్‌కి. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం యు/ఏ సర్టిఫికెట్ అందుకుంది. జూన్ 13న తెలుగులో విడుదల చేయడానికి నిర్మాత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యర్థి పాత్రలో మధుసూదనరావు అద్భుతంగా నటించారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర










నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



నిహారిక రెయిజడా